www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 9 జూన్ 2025
5
అన్నమయ్య

నేడు యథావిధిగా 'ప్రజాసమస్యల పరిష్కార వేదిక'

ప్రజాశక్తి-రాయచోటి

ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు సోమవారం ఉదయం 10 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో యథావిధిగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి-వేంపల్లి రోడ్డు (ఎన్ హెచ్ 440), కడప, రాయచోటి రోడ్డు (ఎన్ హెచ్ 40) వరకు రెండు వరుసల లింకు రోడ్డ అభివృద్ధి చేసేందుకు కడప రింగ్ రోడ్డులో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ఇందులో భాగంగా రాయచోటి నియోజకవర్గ పరిధిలోని రాయచోటి-వేంపల్లి రోడ్డు (ఎన్ హెచ్ 440), కడప, రాయచోటి రోడ్డు (ఎన్ హెచ్ 40) వరకు రెండు వరుసల లింకు రోడ్డను రూ.11.07 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తుందని చెప్పారు. ఇన్‌ఛార్జి మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి కృషితో రాబోయే రోజులలో నియోజకవర్గ పరిధిలోని రోడ్లన్నీ మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. వేంపల్లి -రాయచోటి మధ్య ఆగిపోయిన రోడ్డు పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు లాంటివని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండింటిని సమ పాళ్లలో ముందుకు తీసుకెళ్లి రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఏప్రిల్, మేలలో అధికంగా ఉన్న నీటి సమస్య పరిష్కరించేందుకు రాయచోటి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో నూతన బోర్లు వేసి తాగు నీటి సమస్య పరిష్కరించామన్నారు. ప్రాధాన్యత క్రమంలో పలు గ్రామాలలో సిమెంట్ రోడ్లు, డ్రెయినేజీ కాలవలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. భారతదేశంలో ఎన్‌డిఎ ప్రభుత్వం వచ్చిన తర్వాత నితిన్ గట్కరి నేతృత్వంలో నేషనల్ హైవే రోడ్లకు ఒక మహర్దశ వచ్చిందన్నారు. గువ్వల చెరువు ఘాటలో టన్నెల్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించి గువ్వల చెరువు ఘాట్ రోడ్డు సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని విద్యాహబ్‌గా అభివృద్ధి చేస్తాం

రాయచోటి నియోజకవర్గాన్ని విద్యా హబ్‌గా అభివృద్ధి చేసేందుకు

రహదారి పనులకు భూమి పూజ చేస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రలసాద్‌రెడ్డి

తమ వంతు కృషి చేస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు .ఆదివారం రాయచోటి పట్టణంలోని వై.వి.నగర్, వండాడి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎంబిఎ, ఎంసిఎ కళాశాలను మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రాయచోటి ప్రాంతానికి విద్యాపరంగా ఒక ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఈ ప్రాంతం నుంచి ఎంతోమంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి హోదాలలో ఉన్నారన్నారు. రాయచోటి నియోజకవర్గాన్ని విద్య హబ్‌గా అభివృద్ధి చేసేందుకు తమ వంతు ప్రత్యేక కృషి చేస్తామని పేర్కొన్నార. పట్టణంలో ఇందిరా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ వారి ఆధ్వర్యంలో ఎంబిఎ, ఎంసిఎ కళాశాల ను ఏర్పాటు చేయడం ఎంతో శుభప్రదమ న్నారు.రాబోయే రోజులలో ఈ కళాశాల మరింత అభివృద్ధి చెంది ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని మంత్రి ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి - రాయచోటి

ముఖా ముఖి..

జిల్లాలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వివరాలు, పాఠశాలల్లో వసతులు, తల్లికి వందనం, విద్యార్థులకు బోధన వంటి అంశాలపై ప్రజా శక్తికి ఇచ్చిన ముఖా ముఖిలో ఆయన వివరించారు.

జిల్లాలో డిప్యూటీ డిఇఒ, ఎంఇఒ, ఉపాధ్యాయుల వివరాలు తెలియజేయండి?

జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం రాయచోటిలో ఉంది. డిప్యూటీ డిఇఒలు ఇద్దరు ఉన్నారు. రాయచోటి, మదనపల్లె ప్రాంతాలలో ఉన్నారు. 30 మండలాలలో మొత్తం 58 మంది మండల విద్యాశాఖ అధికారులు ఉన్నారు. 7,678 మంది ఉపాధ్యాయులున్నారు.

జిల్లాలో పాఠశాలలు, విద్యార్థుల వివరాలు తెలపండి ?

జిల్లా వ్యాప్తంగా మొత్తం 24,4008 మంది విద్యార్థులు ఉన్నారు. ఇందులో ప్రభుత్వ పాఠశాలలో 1,35,472 మంది ఉన్నారు. ప్రయివేట్ పాఠశాలల్లో 1,08,536 మంది విద్యార్థులు ఉన్నారు. ఇంకా అడ్మిషన్లు ప్రస్తుతం జరుగుతూ ఉన్నాయి.

విద్యార్థులకు పాఠ్యపుస్త కాలు, కిట్లు పూర్తి స్థాయిలో వచ్చాయా?

ఈ ఏడాదిలో జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు పుస్తకాలు, కిట్లు వంద శాతం సరఫరా చేశాం. విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, కిట్లు పూర్తి స్థాయిలో అందించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

తల్లికి వందనం వర్తించాలంటే విద్యార్థులకు ఎలాంటి అర్హత ఉండాలి?ఎప్పుడు ఇస్తారు?

విద్యార్థులకు తల్లికి వందనం రావాలి అంటే హాజరు విద్యార్థులకు 75 శాతం తప్పని సరిగా ఉండాలి. అలాగే రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలి. ప్రభుత్వం నుంచి ఇంకా నివేదికలు రాలేదు. ఈ నెలలో తల్లికి వందనం ఇస్తున్నట్లు సమాచారం.

జిల్లాలో తల్లికి వందనం అమలు కావడానికి ఎంత బడ్జెట్ కావాలి ?

జిల్లా వ్యాప్తంగా తల్లికి వందనంకు సంబంధించి 2,73,619 మంది విద్యార్థులు ఉండగా రూ. 410.43 కోట్లు బడ్జెట్ కావాల్సి ఉంది. రైల్వే కోడూరులో 40929 మంది విద్యార్థులు ఉండగా రూ.61.39 కోట్లు, మదనపల్లిలో 56,411 మంది విద్యార్థులు ఉండగా రూ.84.62 కోట్లు, పీలేరులో 44,774 విద్యార్థులు ఉండగా రూ .67.16, రాజంపేటలో 37,438 మంది విద్యార్థులు ఉండగా రూ.56.16 కోట్లు, రాయచోటిలో 60,149 మంది విద్యార్థులు ఉండగా రూ.90.22 కోట్లు , తంబళ్లపల్లె 33,919 విద్యార్థులు ఉండగా రూ.50.88 కోట్లు కావలసి ఉంది.

ప్రయివేట్ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు అధిక ఫీజులు వసూళ్లపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జిల్లాలో ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజులు, పాఠ్యపుస్తకాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఇప్పటి వరకు ఎలాంటి లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు రాలేదు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే ఆ పాఠశాల పై విచారించి తగు చర్యలు తీసుకుంటాం.

జిల్లాలో ఉపాధ్యాయుల కొరత ఏమైనా ఉందా?

జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు కొరత గతంలో ఉంది. ప్రస్తుతం ఆ సమస్య లేదు. డిఎస్‌సి పరీక్షలు జరుగు తున్నాయి. ఇంకా నూతన ఉపాధ్యాయులు వస్తారు.

విద్యార్థులకు సలహాలు సూచనలు ఏమైనా ఇవ్వాలనుకుంటున్నారా?

ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా రోజు పాఠశాలకు హాజరు కావాలి. ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయల సూచనలను పాటించి అన్ని పాఠ్యాంశాలను శ్రద్ధగా విని ఎప్పటికప్పుడూపాఠ్యాంశాలను చదువుకోవాలి. ప్రతి విద్యార్థి పరిశుభ్రతను పాటించి ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలి.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం ఏళ్ల తరబడిగా కార్మిక వర్గం సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను కాలరాస్తూ తీసుకొచ్చిన తెచ్చిన లేబర్ కోడ్‌ను రద్దు చేయాలని జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని జిల్లాలోని కార్మిక వర్గ శ్రేణులకు, వ్యవసాయ కూలీలకు రైతాంగానికి సిపిఎం శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు ఎ. రామాంజులు అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల మధ్య యుద్ధలను ప్రోత్సహించి, ఆయుధాలు అమ్ముతూ అమెరికా తన సామ్రాజ్యవాదం విస్తరించడానికి దేశాల మీద విచ్చల విడిగా సుంకాలు విధిస్తూ ఉందని అన్నారు. దోపిడీ చేస్తున్న ట్రంప్ మెప్పు కోసమే దేశంలో మోడీ కార్మిక వర్గం మీద భారాలు వేస్తూ ఉందని మండి పడ్డారు. లేబర్ కోడ్‌లను తెస్తూ వ్యవసాయ నల్ల చట్టాలు అమలు చేస్తూ ఉందని తెలిపారు. పర్మినెంట్ ఉద్యోగాలను రద్దు చేస్తూ ప్రభుత్వ సంస్థలను ప్రయివేటీకరణ చేస్తుందని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు లాంటి సంస్థలో కార్మికులను తొలగించి ప్రయివేటీకరణ చేయడానికి సిద్ధమైతే రాష్ట్రంలో టిడివి, జనసేన వైసిపి నోరు మెదపకపోవడం దారుణమన్నారు. రాష్ట్రం ఆర్థిక పరిస్థితి బాగా లేకుంటే సంపద సృష్టించడానికి పరిశ్రమలు వ్యవసాయం ఆధారంగా ఆర్థిక సంపద పెంచాలని అన్నారు. సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మికుల పనిగంటలు పెంచి జీతం పెంచక పోవడం దారుణమని పేర్కొన్నారు. రాష్ట్రంలో లేబర్ కోడ్‌లను రద్దు చేస్తామనకుండా కేబినెట్ మీటింగ్‌లో 8 గంటలు పని 12 గంటలు పెంచి మహిళకు రాత్రి డ్యూటీ లు వేయడం అంటే కట్టు బానిసలుగా మార్చడమేనని తెలిపారు. విజన్ 2047 ఒక భూటకమని తెలిపారు. కార్మికుల చట్టాల రక్షణ కోసం జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సి.హెచ్. చంద్రశేఖర్, రవికుమార్, వెంకట్రామయ్య, మణి, రాజమ్మ తో పాటు జిల్లా నుండి పెద్ద ఎత్తున సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

భారతీయ కళలు, కళాకారులను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

భారతీయ కళలు, కళాకారులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించాలని 3వ వార్డు చేనేత నాయకులు పురం సహదేవ పేర్కొన్నారు. పట్టణంలోని టిప్పుసుల్తాన్ మైదానంలో నిర్వహిస్తున్న మహాభారత యజ్ఞానికి పురం సహదేవ తనవంతు సహాయ, సహకారాలు అందజేశారు. ఆదివారం భారతం కమిటీ సభ్యులు కోసూరి భవాని, కొరముట్ల వెంకటేష్, డాక్టర్ మంజునాథ్, మొగసాల శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, రవికుమార్ రెడ్డి, కరుణాకర్ బాబు, సుబ్రహ్మణ్యం, సుజాతమ్మ, గోపమ్మ తదితరులు సహదేవను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సహదేవ మాట్లాడుతూ భారతీయ కళలు నానాటికి అంతరించిపోతున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. చాలాకాలం క్రితం గ్రామాలలో మహాభారతం,రామాయణం నాటకాలు హరికథలు నిర్వహించే వారన్నారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం పెరిగి, సీరియల్స్, సినిమాల ప్రభావంతో కళలు మరుగున పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో గత 19 ఏళ్లుగా వెంకటేష్ ఆధ్వర్యంలో మహాభారతం నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో ఇటువంటి కళల నిర్వహణకు తనవంతు సహకారం అందిస్తామన్నారు. అనంతరం చౌడేశ్వరి దేవి సర్కిల్ నందు గల ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు సహదేవను ఘనంగా సన్మానించారు.

సహదేవను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన జిల్లా బాలికల జట్టు

రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో జిల్లా జట్టు ప్రతిభ

ప్రజాశక్తి- మదనపల్లె

పశ్చిమగోదావరి జిల్లా భీమరంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికల హాకీ పోటీల్లో జిల్లా జట్టు ప్రతిభ కనబరిచింది.అన్నమయ్య జిల్లాహాకీ జట్టు పోటీల్లో పాల్గొన్నారు. ఫైనల్స్ అనంతపురం, అన్నమయ్య జిల్లా జట్లు పోటీపడగా అనంతపురం జట్టు 4-0 స్కోరుతో విన్నర్‌గా నిలవగా అన్న మయ్య జిల్లా హాకీ జట్టు రన్నర్‌గా నిలిచింది. సెమి ఫైనల్స్‌లో ప్రకాశం జట్టుతో విజ యం సాధించి ఫైనల్స్‌కు చేరింది. జట్టుకు మేనేజర్ షాద్మాని వ్యవహరించారు. క్రీడా కారులను అన్నమయ్య జిల్లాహాకీ జిల్లా కార్యదర్శి శివప్రసాద్, కోశాధికారి దివ్య భారతి ప్రసాద్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ నౌషాద్, పీడీ జలజ అభినందించారు.

నేడు తాళ్ళపాకలో యోగాంధ్ర : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

తాళ్ళపాక అన్నమయ్య సన్నిధిలో అత్యంత వేడుకగా యోగాంధ్ర కార్యక్రమం ఈనెల 9న నిర్వహించనున్నట్లు కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఒక ప్రకటనలో తెలిపారు. తొలి తెలుగు ప్రముఖ వాగ్గేయకారుడు పదకవితా పితామహుడు తిరుమలేశుని పై 32వేల సంకీర్తనలు రచించి జగత్ ధ్విఖ్యాతి పొందిన సంకీర్తనాచార్యుడు శ్రీ అన్నమయ్య నడయాడిన నేలలో ఆయన పేరుతో అన్నమయ్య జిల్లా ఏర్పడిందన్నారు. ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు 617 మందితో యోగా సనాలు వేయనున్నట్లు తెలిపారు. తిరుమలేశునిపై 32వేల సంకీర్తనలు రచించి జగధ్విఖ్యాతి పొందిన సంకీర్తనా చార్యుడు శ్రీ అన్నమయ్య కు ఘన నివాళిగా జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో 32 వేల మందితో యోగా కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమాలకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-పీలేరు

అరుణాచలం వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక ఆర్‌టిసి బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు పీలేరు ఆర్‌టిసి డిపో మేనేజర్ నిర్మల తెలిపారు. ఆదివారం డిఎం మాట్లాడుతూ ఈనెల 10న పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని తమ డిపో నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. యాత్రికులు ముందస్తుగా ఆన్‌లైన్ ద్వారా టికెట్లను రిజర్వేషన్ చేసుకునే సౌకర్యాన్ని కూడా కల్పించామని చెప్పారు. టికెట్లు అవసరమైన వారు ఆన్‌లైన్ ద్వారా రిజర్వేషన్ చేసుకోవచ్చని, ప్రయాణికుల రద్దీని బట్టి 5 నుంచి 10 బస్సులు వరకు కూడా నడపడానికి ఆర్‌టిసి సిద్ధంగా ఉందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం బస్ స్టేషన్ మేనేజర్ ని నేరుగా కానీ, సెల్ నెంబర్ 9441774743కు ఫోన్ చేసి కానీ సంప్రదించవచ్చని వివరించారు. ప్రజల అవసరాల కోసం బస్సులను బుక్ చేసుకునే సౌలభ్యం ఉందని కూడా తెలిపారు. ఈ అవకాశాన్ని పీలేరుతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని, సురక్షితమైన ప్రయాణం కోసం ఆర్‌టిసి సేవలను వినియోగించుకోవాలని డిఎం తెలిపారు.

మాట్లాడుతున్న గాజుల భాస్కర్

షర్మిల పర్యటనను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-రాయచోటి

పిసిసి అధ్యక్షులు షర్మిల మంగళవారం రాయచోటికి వస్తున్నారని ఆమె పర్యటన ను విజయ వంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్ పేర్కొన్నారు. ఆదివారం మదనపల్లి రోడ్డులోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం మదనపల్లి రోడ్డులోని పిసిఆర్ కల్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని పూర్వ వైభవం తీసుకురావడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజంపేట పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గ ఇన్‌ఛార్జులు మండల నాయకులు, గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అలీ, జిల్లా ఉపాధ్య క్షులు రాయచోటి చెన్న కృష్ణ, దర్బార్‌బాషా, జనరల్ సెక్రటరీ అమీర్‌బాషా, పట్టణ అధ్యక్షులు బాబా సర్దార్, నాగార్జున, షబ్బీర్ ఖాన్ పాల్గొన్నారు.

స్కౌట్‌తో నైపుణ్యానికి మెరుగు :'యల్లటూరు'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

గైడ్స్ శిక్షణ వలన విద్యార్థుల నైపుణ్యం మెరుగు పడుతుందని రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ ఇన్‌ఛార్జి యల్లటూరు శ్రీనివాసరాజు పేర్కొన్నారు. జడ్‌పి బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి ఆధ్వర్యంలో ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్, గైడ్స్ తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు ఆధ్వర్యంలో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆదివారం ఉపాధ్యాయుల ఆహ్వానం మేరకు శ్రీనివాసరాజు శిక్షణా శిబిరాన్ని సందర్శించారు. క్యాంపులో శిక్షణ పొందుతున్న 107 మంది బాలికలను పరామర్శించి వారికి కల్పిస్తున్న వసతులు గురించి స్వయంగా అడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ జీవితంలో మనం ఎలా ముందుకెళ్లాలో నేర్పిస్తుందని తెలిపారు. బాలికలు మెరుగైన శిక్షణ పొంది భవిష్యత్తులో శక్తివంతమైన మహిళలుగా ఎదిగి దేశం గర్వపడేవిధంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు, సమ్మెట శివప్రసాద్, కడిమెల్ల శ్రీనివాసరాజు, పి.వి.ఆర్ కుమార్, లక్ష్మీ నరసయ్య, బుజ్జిబాబు, శివశంకర్ రాజు, ఉపాధ్యాయులు శేషారెడ్డి, లక్ష్మీకర్, వీరయ్య, రాజేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాసరాజు

మట్టిలో మాణిక్యం భవ్యశ్రీ

తెలంగాణ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక

కుటుంబ సభ్యులతో భవ్యశ్రీ

ప్రజాశక్తి-పుల్లంపేట

ఓబులవారిపల్లి మండల పరిధిలోని వై కోట గ్రామానికి చెందిన భవ్యశ్రీ చిన్న వయసులోనే తెలంగాణ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికై తన తండ్రి ఆశయాన్ని నెరవేర్చారు. త్వరలోనే జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు చేపట్టనున్నారు. మండలంలోని వై.కోట గ్రామానికి చెందిన పసుపులేటి చంద్ర, మాధురి దేవి కుమార్తె భవ్య శ్రీ. పసుపులేటి చంద్ర ప్రస్తుతం అట్లూరు పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో భాగంగా తరచూ కోర్టుకు వెళ్లేవారు. ఈ సమయంలోనే తన బిడ్డను న్యాయమూర్తిగా చూడాలని తన మనసులో ఆశయం పెట్టుకున్నారు. తన మనసులో ఉన్న ఆశయం కోసం కూతురిని హైదరాబాదులోని ఎన్‌టిఆర్ జూనియర్ కళాశాలలో క్లాత్ శిక్షణ ఇప్పించారు. ఇంటర్మీడియట్ పూర్తికాగానే వైజాగ్‌లోని దామోదరం సంజీవయ్య లా యూనివర్సిటీలో ఐదేళ్ల లా కోర్సులో చేర్పించారు. కోర్సు పూర్తయిన తర్వాత 2023లో తెలంగాణ హైకోర్టులో, 2024లో ఏపి హైకోర్టులోను భవశ్రీ ప్రాక్టీసు చేసినట్లు తెలిపారు. 2024లో తెలంగాణ హైకోర్టు నోటిఫికేషన్ విడుదల కావడంతో దరఖాస్తు చేసుకుందని, ప్రిలిమ్స్, మెయిన్స్ ఇంటర్వ్యూ లోను చక్కని ప్రతిభ కనబరిచి 24 ఏళ్ల వయసులోనే జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక అవడం తండ్రి ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

ప్రతి వ్యక్తికి న్యాయమే చేయడమే ప్రధాన విధి : భవ్యశ్రీ

న్యాయం వైపు నిలబడటమే ప్రధాన విధిగా భావిస్తానని తన తండ్రి కోరిక మేరకు లా చదివి జడ్జిలు అయ్యానని భవ్యశ్రీ తెలిపారు. లా కాలేజీలో మంచి ఫౌండేషన్ ఏర్పడిందని జూనియర్ సివిల్ జడ్జి నోటిఫికేషన్ పడినప్పటి నుంచి సాధన చేయడం జరిగిందని అన్నారు. సీనియర్ జడ్జిల సెమినార్లకు హాజరు కావడంతోపాటు కోర్టుకు వెళుతూనే ఎలాంటి కోచింగ్ లేకుండా రోజుకి 8 నుంచి 12 గంటలు కష్టపడి శ్రమించానని తొలి ప్రయత్నం లోనే జడ్జిగా ఎంపిక య్యానని తెలిపారు. చట్టాలకు హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులకు లోబడి సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగానే విధులు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

సాహిత్య రథసారధి 'గానుగపెంట'

- ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

మన జిల్లాలో వేల సాహిత్య సభలు నిర్వహించడమే కాకుండా వేలాది సాహితీ మిత్రులను సత్కరించిన ఘనత ఒక్క గానుగపెంట హనుమంతరావుకే దక్కుతుందని వైఎస్ఆర్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. ఇటీవల ఆయనకు తిరుపతి స్విమ్స్ హాస్పిటల్‌లో ప్రోస్టేట్ ఏన్ లార్జ్మెంట్ సర్జరీ విజయవంతంగా జరిగి కడపకు వచ్చిన సందర్భంగా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం వారు ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక పెన్షనర్స్ కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ విద్వాన్ గానుగపెంట హనుమంతరావు 2000లో భాగ్యలక్ష్మి పౌండేషన్, 2004లో మొల్ల సాహిత్య పీఠం ఏర్పాటుచేసి అనేక సాహిత్య కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా సృజన శతకం, నందలూరు బౌద్ధారామం- సౌమ్యనాధుని దివ్య ధామం, తెలుగు వెలుగులు, అభినవ భువన విజయం, మహిళా స్ఫూర్తి - మొల్ల, హనుమద్ వికాసం తదితర రచనలు చేశారని పేర్కొన్నారు. ఆయన చేసిన సాహిత్య సేవలకు 2009లో రాష్ట్రపతి కె.ఆర్ నారాయణన్ చేతుల మీదుగా పండితరత్న బిరుదు, 2005లో ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్‌పేయి చేతుల మీదుగా జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, 2025లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకున్నారన్నారు. పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, ఎన్.రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ మూడు రాష్ట్రాల గవర్నర్లతో జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న ఘనత హనుమంతరావుకే దక్కుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గానుగ పెంట హనుమంతరావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పెన్షన్స్ అసోసి యేషన్ కోశాధికారి నూనె నగేష్, ఉపాధ్యక్షులు తుపాకుల నారాయణ, కార్యదర్శి సుబ్బరాయుడు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లింగమూర్తి, ఉపాధ్యక్షులు అంజిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద నాగరాజు, భాగ్యలక్ష్మి పౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి గానుగ పెంట మనోజ్ కుమార్,వైయస్సార్ జిల్లా రచయితల సంఘం కార్యవర్గ సభ్యులు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్, ప్రసిద్ధ రంగస్థల కళాకారుడు మధుబాబు, ప్రసాద్,రమణమూర్తి పాల్గొన్నారు.

గానుగపెంట హనుమంతరావును సన్మానిస్తున్న రచయితలు

ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల కలయిక

ప్రజాశక్తి-కలకడ

మండలంలోని స్థానిక బాటవరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగులో 2008-09 సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులు గెట్ టుగెదర్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గతంలో తాము చదివిన పాఠశాలల మరవకుండా తమతో కలిసి చదువుకున్న స్నేహితులను మర్చిపోకుండా ఉండేందుకు పూర్వ విద్యార్థుల కలయిక ఎంతో దోహదపడుతుందని విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు రెడ్డప్పరెడ్డి తెలిపారు. గతంలో పాఠశాలలో చేసిన అల్లరి చేష్టలు, ఉపాధ్యాయుల వద్ద దెబ్బలు తినడం వంటి కార్యక్రమాలు నెమరు వేసుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల విద్యార్థులలో స్నేహభావాలు పెరగడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి కొనియాడారు. అనం తరం పూర్వ విద్యార్థులు తాము విద్యను నేర్చుకున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రియాశీలక కిట్లు పంపిణీ చేస్తున్న జనసేన నాయకులు

కార్యకర్తల సంక్షేమమే జనసేన లక్ష్యం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కార్యకర్తల సంక్షేమమే జనసేన పార్టీ లక్ష్యమని జనసేన నాయకులు కె.ఎస్ నరసింహ పేర్కొన్నారు. జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇన్‌ఛార్జి అతికారి కృష్ణ సూచనల మేరకు ఆదివారం భువనగిరి పల్లెలో పార్టీ క్రియాశీలక కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ జనసేన జెండా పట్టి గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషిచేసిన జన సైనికుల సంక్షేమం కోసం జనసేనాని పవన్ కల్యాణ్ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న ప్రతి సభ్యుడికి ప్రమాద బీమా రూ 5 లక్షలు, ప్రమాదంలో గాయపడి నడవలేని వారికి రూ 2.50 లక్షలు, స్వల్ప గాయాలైన వారికి రూ 50 వేలు ఆర్థిక సహాయం అందించే విధంగా ఈ సభ్యత్వాన్ని రూపుదిద్దడం జరిగిందని తెలిపారు. పార్టీలో సభ్యులుగా ఉన్న ప్రతి ఒక్కరిని తన సొంత కుటుంబ సభ్యులుగా జనసేనాని భావిస్తారని తెలిపారు. పవన్ సిద్ధాంతాలు నమ్మి పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో భువనగిరి పల్లి జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ విద్యార్థులకు ప్రతిభ అవార్డులు

ప్రజాశక్తి-పుల్లంపేట

ప్రతిభ పురస్కారాలకు ఎంపికైన విద్యార్థులు

మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు ఎన్ సురక (573), సలేహ పర్వీన్(571), గౌతమ్(546) ముగ్గురు విద్యార్థులు ప్రతిభ అవార్డు లకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ లీలా శ్రీహరి తెలిపారు. ప్రభుత్వం నుంచి రూ.20వేలు నగదు, ప్రశంసా పత్రాలు పొందుకున్నారని చెప్పారు. భవిష్యత్తులో బాగా చదివి మంచి ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ పాల్గొన్నారు.

సిఎస్ఐ జెసిఎం చర్చి ట్రెజరర్‌గా భక్తవత్సలం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని ప్రధాన చర్చి సిఎస్ఐ జెసిఎం చర్చి నూతన ట్రెజరర్‌గా జెఇ భక్తవత్సలం ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన చర్చి కమిటీ ఎన్నికల్లో ఆయన కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. మెజార్టీ సభ్యులు ట్రెజరర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో చర్చి పాస్టర్ డివిజనల్ చైర్మన్ డాక్టర్ రెవరెండ్ సునీల్ వరకుమార్ బక్తవత్సలంను ట్రెజరర్‌గా నియమిస్తూ ఆదివారం ప్రకటించారు. ఈ సందర్భంగా సెక్రటరీ ఆనంద్, కమిటీ సభ్యులు ఆయనను పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భక్తవత్సలం మాట్లాడుతూ చర్చి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

యోగాకు వెలిగల్లు పార్కు ఎంపిక

ప్రజాశక్తి-గాలివీడు

ఈ నెల 13న జరిగే యోగాంధ్ర కార్యక్రమానికి వెలిగల్లు పార్కును ఎంపిక చేశారు. మండల స్పెషల్ ఆఫీసర్ డి.వెంకటరత్నం జిల్లా టూరిజం ఆఫీసర్ యం .నాగభూ షం వెలిగల్లు పార్కులు సందర్శించి అనుకూలమైన స్థలం కేటాయించారు. ఎంపిడిఒ సిఎ.జవహర్‌బాబు, ఎంఇఒ, ఐసిడిఎస్, ఉపాధి ఎపిఒ, సచివాల సెక్రటరీలు పలువురు పాల్గొన్నారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో ఆదివారం జరుగుతున్న బాల్య వివాహాన్ని ఐసిడిఎస్ అధికారులు, పోలీస్ సిబ్బంది అడ్డుకున్నారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుబ్బరత్నమ్మ అందించిన వివరాల ప్రకారం అమ్మాయి వయసు 13 సంవత్సరాలు కావడంతో అడ్డుకున్నారు. 18ఏళ్లు దాటకుండా వివాహం చేయడం చట్టరీత్యా నేరమని అ

జర్మనీలో భారతదేశం తరపున ప్రాతినిధ్యం

వేంపల్లె : ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటిలో చదివిన పూర్వ విద్యార్థి భోగం హరీష్‌కుమార్ వరల్డ్ ఓపెన్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈనెల 11న జర్మనీలోని కెమ్నిట్జ్‌లో జరిగే వరల్డ్ ఓపెన్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు జరగనున్నాయి. ఈ నేప థ్యంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన భోగం హరీష్‌కుమార్ 83 కిలోల ఓపెన్ విభాగంలో పాల్గొనున్నారు. భారతదేశం అంతట పవర్ లిఫ్టింగ్ క్రీడా కారులు హరీష్‌కుమార్ నుండి అద్భుత ప్రదర్శన కోసం ఎదురుచూస్తున్నారు. మంచి ప్రతిభను చూపి మాతృభూమికి అవార్డులతో తిరిగి రావాలని కోరు కుంటు న్నారు. హరీష్‌కుమార్‌ను ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పవర్ లిఫ్టింగ్ కోచ్ బాల గోవిందు తివారీ అభినందించారు.ధికారులు తెలిపారు. బాలికను కడపలోని వసతిగృహానికి తరలించారు.

పార్టీలకు అతీతంగా ప్రజా సేవ

ప్రజాశక్తి - చక్రాయపేట : కూటమి ప్రభుత్వం పార్టీలకతీతంగా ప్రజా సేవ చేస్తోందని మండల టిడిపి ఇన్‌ఛార్జి తాళ్లపల్లె మహేశ్వరరెడ్డి తెలిపారు. మండలంలోని నేర్పుపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ సుబ్బరామయ్య ఆహ్వానం మేరకు మహేశ్వరరెడ్డి ఆదివారం మూలపల్లి, దేవరగట్టపల్లి, కొండప్పగారిపల్లిలో మంచినీటి పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బీటెక్ రవి ఆధ్వ ర్యంలో గ్రామాల్లో మంచినీటి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తున్నా మన్నారు. ఆయా గ్రామాల్లో మంచినీటి స్కీం ఏర్పాటు చేశారని తెలిపారు. కే రాజుపల్లె గ్రామ పంచాయతీ టిడిపి తనాయకులు పొట్టిపాటి శ్రీరామ్‌రెడ్డి ఆహ్వానం మేరకు మహేశ్వరరెడ్డి జలగంగమ్మ దేవస్థానంలో ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.

పరకలే ఎరుకల జీవనాధారం

- రెక్కాడితే కానీ డొక్కాడని వైనం
- యంత్రాల ఏర్పాటుకు బ్యాంకు రుణాలు ఇవ్వాలని వేడుకోలు

యంత్రాలతో పరకలు తయారు చేస్తున్న ఎస్‌టి కాలనీ వాసులు

ప్రజాశక్తి- కలకడ

రెక్కాడితే కానీ డొక్కాడని జీవితాలు వారివి. పరకల వ్యాపారమే జీవనాధారంగా ఎంచుకొని కుటుంబ జీవనాన్ని సాగిస్తున్నారు. పరకల తయారీ యంత్రాల ఏర్పాటుకు బ్యాంకు రుణాలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకుంటున్నారు. మండలంలోని బాలయ్యగారిపల్లి పంచా యతీ, ఎర్రయ్యగారిపల్లెకు సమీపంలో ఉన్న ఎస్‌టి కాలనీలో సుమారు 70 కుటుంబాలు ఎరుకల కులస్తులు నివాసం ఉంటున్నారు. వీరు తయారు చేసిన పరకలను ఇతర రాష్ట్రాలలో అమ్ముకొని జీవించడమే అనాదిగా వస్తున్న వృత్తి. వీరు పరకాల తయారీకి కావలసిన ఈత ఆకుల కోసం ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు వెళ్లి తెచ్చుకుని తమ ఇంటి వద్ద ఏర్పాటు చేసుకున్న యంత్రాల ద్వారా పరకలను తయారు చేసుకుంటారు. ఈత, తాటి ఆకులను తేవడానికి ఆర్థిక ఇబ్బందులే కాకుండా సొంత కష్టంతో కూడిన పనిగా వారు తమ బాధలను చెప్పుకుంటున్నారు. ఎంతో ప్రయాసతో పరకలను తయారుచేసి వాటిని అమ్మిన తమ కష్టానికి ఫలితం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో శ్రమపడి తయారుచేసిన పలకలను ఇతర రాష్ట్రానికి వెళ్లి అమ్ముకోవడం జరుగుతున్నట్టు తెలిపారు. ఒక్కొక్క పరక సుమారు 30 రూపాయలు అమ్ముతామని, రోజుకు నూరు నుంచి 150 పరకలు తయారు చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. వీటి తయా రీకి ఖర్చు కూడా పెద్ద మొత్తంలో ఉంటుందని అన్నారు. పరకాల తయారీ యంత్రాల వద్ద ఏమాత్రం ఆదమర్చిన చేతులు, కాళ్లు గాయాలయ్యే ప్రమా దం ఉందని చెప్పారు.ఎంతో మందికి స్వయం ఉపాధికి బ్యాంకు రుణాలు ఇస్తున్నప్పటికిని తాము ఎస్‌సి కులంలో ఉన్నప్పటికీ బ్యాంకుల నుంచి ఇంత వరకు రుణాలకు నోచుకోలేక పోతున్నామని అన్నారు. ఎన్నో ప్రభుత్వాలు, ఎంతో మంది రాజకీయ నాయకులు మారుతున్నప్పటికీ మా జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల సమయంలో మా కాలనీలకు వచ్చి మాకు ఓట్లు వేస్తే ,అదిచేస్తాం, ఇది చేస్తాం అంటూ మభ్యపెట్టి అనంతరం గద్దె ఎక్కిన తర్వాత మా వైపు చూచిన నాయకులే లేరని వాపోయారు. స్వయం ఉపాధికి పెద్ద పీట వేస్తామన్న ప్రభుత్వం తమ పరిస్థితిపై స్పందించి పరకాల తయారీ యంత్రాల ఏర్పాటుకు బ్యాంకుల నుంచి రుణాలను ఇప్పించాలని కోరుతున్నారు.

పరకల వ్యాపారంతోనే కుటుంబ పోషణ

పరకాల వ్యాపారంతోనే కుటుంబాన్ని పోషించుకుంటున్నాం. ఈ వ్యాపారం లేకపోతే తమకు అడ్డుకొని తినాల్సిందే. పరకలు తయారు చేయడానికి కావలసిన ఈతకు కోసం కర్నూలు, బద్వేలు, అనంతపురం, తమిళనాడు, తదితర ప్రాంతాలకు వెళ్లి ఈత ఆకు తీసుకువచ్చి పరకలు తయారు చేస్తాం. వీటని అమ్మితే వచ్చే డబ్బులతో మా కాపు రాలు సాగుతున్నాయి. వీటిపై వచ్చే ఆదాయం కుటుంబ పోషణ, పిల్లల చదువుకు సరిపోవడం లేదు. ప్రభుత్వం తమను ఆదుకోవాలి.

-నాగన్న, ఎస్‌టి కాలనీ, ఎర్రయ్యగారిపల్లె

ఇంటిల్లపాదీ కష్టపడాల్సిందే

జానెడు పొట్ట కోసం ఇంటిల్లపాది కష్టపడాల్సిందే. ఉదయం నుంచి సాయంత్రం వరకు పరకలను తయారు చేయడానికి యంత్రాల వద్ద ఉంటూ ప్రమాదాలను సైతం లెక్కచేయకుండా పరకాల తయారు చేస్తాం. సుదూర ప్రాంతాలకు వెళ్లి అమ్మకాలు సాగిస్తున్నాం. అయినాశ్రమకు తగ్గ ఫలితం లేదు. యంత్రాల ఏర్పాటుకు ప్రభుత్వం సాయం అందించాలి.

- రామాంజలమ్మ , ఎస్‌టికానీ, ఎర్రయ్యగారిపల్లె

బ్యాంకు రుణాలకు నోచుకోలేక పోతున్నాం



తమ కాలనీలో సుమారు 10 నుంచి 15 మిషన్లు ఉన్నాయి. అవి పూర్తిగా తమ సొంత డబ్బులు ఖర్చు పెట్టి ఏర్పాటు చేసుకున్నాం. ఇంతవరకు మాకు ప్రభుత్వం నుంచి ఎటువంటి రుణాలు అందడం లేదు. మా కష్టాన్ని ప్రభుత్వం గుర్తించాలి. కుటుంబ పోషణ కష్టంగా మారింది. ఎస్‌టి కాలనీ వాసులకు పరకల యంత్రాల ఏర్పాటుకు బ్యాంకు రుణాలు ఇప్పించి ఆదుకోవాలి.

-గంగన్న, ఎస్‌టి కాలనీ, ఎర్రయ్యగారిపల్లె

ఇంటర్ ఇంప్రూవ్‌మెంట్‌లో సత్తా చాటిన విద్యార్థులు

సత్తాచాటిన విద్యార్థులతో ప్రిన్సిపల్ శివశంకర్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఇంటర్ చేసిన ఇంప్రూవ్మెంట్ ఫలితాలలో పట్టణంలోని శ్రీవికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపల్ శివశంకర్ హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం కళాశాలలో విద్యార్థులతో కలిసి విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ జూనియర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులగాను స్టాన్లీ సెబాస్టియన్ 465, ఎ.రిహాన్ 454, ఎ.లాస్య 454, వి.అభిషేక్ 452, ఇ.రెడ్డి శేఖర్ 448, జి.విష్ణుతేజ 440, ఎస్.తౌఫిక్ బాషా 434, డి.హర్షవర్ధన్ 431, ఎ.యుగంధర్ 428 మార్కులు సాధించారన్నారు. బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను జిజియా అంజుమ్ 431, ఎం.లిఖిత శ్రీ 424, ఎ.తస్మీయ 422, పి.మనోహర్ రెడ్డి 416, టి.గీతారాణి 411, ఎన్.ప్రీతిక 408 మార్కులతో సత్తా చాటారన్నారు. సిఇసిలో 500 మార్కులకు గాను ఎస్.అబూహురేరా 469, సి.విష్ణువర్ధన్ రెడ్డి 432, ఎస్.మహమ్మద్ లుక్మాన్ 428, ఎస్.హనా భాను 413, ఆర్.సాయి కిరణ్ 406 మార్కులతో అద్భుత ప్రతిభ కనబరిచారన్నారు. అంతేకాకుండా 400 మార్కులకు పైగా 60 మంది విద్యార్థులు సాధిం చడం హర్షణీయమన్నారు. తొలి ప్రయత్నంలోనే తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి ర్యాంకులు సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. ఇంతటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు, కృషి చేసిన అధ్యాపకులకు,సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని స్పష్టం చేశారు.

ప్రాచీన సంప్రదాయ కలలను ప్రోత్సహించాలి

-వేంపల్లి అబ్దుల్ ఖాదర్

ప్రజాశక్తి-కలికిరి

ప్రాచీన సంప్రదాయ కలలను సమాజం ప్రోత్సహించాలని అంబ ఆయుర్వేద ఔసుధాలయం యజమాని డాక్టర్ మహేంద్ర, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వేంపల్లి అబ్దుల్ ఖాదర్ అన్నారు. ఆదివారం డాక్టర్ మనోజ్ ఆధ్వర్యంలో వారాహి సంస్థ నృత్య కళాకారిని నాగలక్ష్మి వ్యాస్ శిక్షణలో కళాత్మక అభిరుచి ఉన్న వంద మంది విద్యార్థినులు ఈ నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు. అంతకు మునుపు గురుపూజోత్సవము, మువ్వల పూజ ఘనంగా నిర్వహించి, వారాహి అమ్మవారి నటరాజ పూజ కార్యక్రమం అనంతరం భరతనాట్యం, జానపద నృత్యం కోలాటలతో సందడిగా నిర్వహించారు. నాట్య విద్యార్థులు, తల్లిదండ్రులు, పుర ప్రముఖులు పాల్గొని కళాకారులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఇండియన్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ వై ఆదినారాయణ రెడ్డి, డాక్టర్ ఎల్ రాజేంద్ర, ఎన్ఎస్ఎస్

వారాహి నృత్య కళ కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ మహేంద్ర

కో-ఆర్డినేటర్ డాక్టర్ మనోజ్ పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి పేదలకు వరం :ఎమ్మెల్యే

సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్, వరలక్ష్మీ

ప్రజాశక్తి-పుల్లంపేట

పేదలకు సిఎం సహాయనిధి వరం లాంటిందని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మీ పేర్కొన్నారు. ఆదివారం ఓబులవారిపల్లి మండలం, పున్నాటివారిపల్లికి చెందిన ఎండులూరు సుబ్బారెడ్డికి రూ.40వేలు, మండల కేంద్రంలోని షేక్ మౌలాసా హెబ్‌కు రూ.32,900లు, ముదినేపల్లి గ్రామానికి చెందిన మినుకు చంగల్ రాయుడుకు రూ.30వేలు, తడికల బైలు గ్రామానికి చెందిన మర్రి రామచంద్రయ్యకు రూ.1,50,775లు, గద్దలరేవుపల్లె దళితవాడకు చెందిన ఒంటిమిట్ట పెంచలయ్యకి రూ.50,227లు, బొమ్మవరం గ్రామానికి చెందిన చక్రవర్తుల సావిత్రమ్మకు రూ.30,028లు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. బాధితుల ఇంటి వద్దకు వెళ్లి చెక్కులను పంపిణీ చేసి వారికి భరోసా నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఎప్పుడు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఎవరైనా సరే ఆస్పత్రి బిల్లులు తీసుకుని వచ్చి తమను సంప్రదిస్తే వారికి సిఎం రిలీఫ్ ఫండ్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏ ఘనకార్యం చేసిందని విజయోత్సవం

- పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ఏ ఘనకార్యం చేసిందని విజయోత్సవం చేయాలని పిలుపునిచ్చిందని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి ప్రశ్నించారు. ఆదివారం వేం పల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా ఈ నెల 12న టిడిపి కూటమి 175 అసెంబ్లీ నియోజక వర్గాలలో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయించడం హాస్యాస్పదమని చెప్పారు. కేవలం ఏడాది కాలంలో ఒకటిన్నర లక్షల కోట్ల రూపా యల అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసినందుకా అని ఆయన ప్రశ్నించారు. విద్యుత్ సర్దుబాటు ఛార్జీల పేరుతో రూ.15,480 కోట్ల అదనపు భారం విద్యుత్ వినియోగదారుల మీద మోపి వీర బాదుడు బాధినందుకా అన్నారు. మండలానికి 4 మద్యం షాపులు, 40 బెల్టు షాపులు అన్నట్లు మద్యం పాలసీని చేసి ఇంటికో తాగుబోతును తయారు చేస్తున్నందుకా అని మండిపడ్డారు. రాష్ట్రాన్ని మద్యాంధ్ర ప్రదేశ్‌గా తయారు చేసినందుకా అని విమర్శించారు. అన్నదాత సుఖీభవ హామీని అమలు చేయకుండా అన్న దాతలను నమ్మించి మోసాగించినందుకా అని పేర్కొన్నారు. ఆడబిడ్డ నిధిని అమలు చేయలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని చెప్పి అమలు చేయలేదన్నారు. ఉపా ధ్యాయుల, ఉద్యోగుల సమస్యలు పరిష్క రించలేదన్నారు. రాష్ట్రానికి సంజీవనీ లాంటి ప్రత్యేకహోదా సాధించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్‌ఖండ్ తరహా ప్రత్యేకప్యాకేజీ సాధిం చనందుకా విజయోత్సవమని విమర్శించారు. టిడిపి కూటమి పాలనలో రాష్ట్రం పరిస్థితి పెనం మీద నుండి మండే నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైందని తులసిరెడ్డి అన్నారు. విజయోత్సవ ర్యాలీలు చేసుకునే అర్హత టిడిపి కూటమి పార్టీలకు ఏమాత్రం లేదని తులసిరెడ్డి పేర్కొన్నారు.

నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవస్థాపకులు కొండూరు శరత్‌కుమార్‌రాజు ఆధ్వర్యంలో అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ యుఎస్ఎ వ్యవస్థాపకులు భూపతిరాజు సహకారంతో వాసన్ ఐ కేర్ ఆస్పత్రి వారిచే ఆదివారం మదన గోపాలపురంలో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో సుమారు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 25 మందిని ఉచిత శస్త్ర చికిత్సకు ఎంపిక చేశారని శరత్‌కుమార్‌రాజు తెలిపారు. కార్యక్రమంలో వాసవి ఐ కేర్ వైద్యులు డాక్టర్ వెంకటేష్, మంజునాథ్, అంజనరాజు, శివరామరాజు,విశ్వనాథరాజు, శంకరరాజు, ఆలయ కమిటీ చైర్మన్ రుద్రనారాయణరాజు, ఎంచలయ్య, వెంకటసుబ్బయ్య, మోహనరాజు, కిషోర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల : స్థానిక ముద్దనూరు రోడ్డులోని జడ్‌పి ఉన్నత బాలుర పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు రూ.30వేలు ఆర్థికసాయం అందించారు. 1975-76 విద్యా సంవత్సర విద్యార్థులు ఆదివారం సూర్యనారాయణరెడ్డి తోటలో సమావేశం నిర్వహించారు. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలనుకున్నారు. ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయులరెడ్డి ముఖ్యఅతిథిగా ఆహ్వానించి ఆయనకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఇచ్చిన డబ్బుతో ప్రహరీ, కొదవ ఉన్న దేశ నాయకులు, శాస్త్రవేత్తల చిత్రపటాలు గీయిస్తామన్నారు. 50 సంవత్సరాల క్రితం చదువుకున్న పాఠశాలను గుర్తుపెట్టుకోవడం అభినందనీయమని అన్నారు. ఇలా పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రఓబులరెడ్డి, పూర్వ విద్యార్థులు శ్రీనివాసరెడ్డి, లక్ష్మిరెడ్డి, అన్వర్‌బాషా, మల్లారెడ్డి, శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

క్రైం కార్నర్

పట్టుబడిన ఎర్రచందనం స్మగ్లర్లతో అటవీశాఖ సిబ్బంది

48 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

-నలుగురు స్మగ్లర్లు అరెస్టు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

అటవీప్రాంతంలో 48ఎర్రచందనం దుంగలతో పాటు ఒక మోటారు సైకిల్ ను స్వాధీనం చేసుకుని, నలుగురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఆర్ఎస్ఐ మురళీధరరెడ్డి సిబ్బంది బురకాయలకోట అటవీ ప్రాంతంలో స్థానిక అటవీ అధికారులు జయప్రసాదరావు, మోహన్ రెడ్డి, షబీన్ తాజ్ సహకారంతో వేపూరికోట ఫారెస్ట్ బీటు పరిధిలో డంపింగ్ పాయింట్ల తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున వీరన్న గారిపల్లి సమీపంలోని వంకగట్టు వద్ద ఒక మోటారు సైకిల్ కనిపించిందని, అక్కడికి చేరుకునే లోపే పారిపోవడానికి కొందరు ప్రయత్నించారని అన్నారు. వారిని వెంబడించి నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఆప్రాంతంలో తనిఖీ చేయగా అక్కడ 48 ఎర్రచందనం దుంగలు లభించాయని, పట్టుబడిన వారు అన్నమయ్య జిల్లాకు చెందిన వారుగా గుర్తించినట్లు తెలిపారు. నిందితులతో పాటు ఎర్రచందనం దుంగలు, మోటారు సైకిల్ ను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సురేష్‌కుమార్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

-ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

జాతీయ రహదారిలోని హెచ్‌పి పెట్రోల్ బంక్ సమీపంలో ఆటో ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందగా ఇద్దరికి తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల వివరాల మేరకు.. కడపకు చెందిన రత్నం(50)అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై కడప వైపు వెళుతుండగా అటువైపే వెళుతున్న ఆటో వెనక నుండి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో రత్నం అక్కడికక్కడే మృతి చెందగా వెనుక కూర్చు న్న వ్యక్తికి గాయాలయ్యాయని తెలిపారు. అదే సమయంలో ఆటో మరొక ద్విచక్ర వాహనాన్ని కూడా ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంలోని తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసే జూని యర్ అసిస్టెంట్ మణి, అతని భార్యకు గాయాలయ్యాయని తెలిపారు. ప్రమాదంలో గాయ పడిన వారిని 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం తిరుపతికి రిఫర్ చేశారు. మృతుడిని పంచనామా నిమిత్తం ప్రభుత్వాసుపత్రిలో ఉంచారు. అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బాలికను గాయపరచిన వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి- కలకడ

రోడ్డు ప్రమాదంలో బాలికకు గాయాలైన ఘటనలో నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. మండలంలోని స్థానిక సింగల్ విండో కార్యాలయం ఎదుట చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారిపై రోడ్డు దాటుతున్న జోబియా అంబర్ అనే బాలికను, లక్కిరెడ్డిపల్లి సమీపంలో ఉన్న కోనంపేటకు చెందిన జ్ఞానేశ్వర్‌రెడ్డి తన ద్విచక్ర వాహనంతో ఈనెల 6న ఢీకొట్టాడని తెలిపారు. ఈ ప్రమాదంలో బాలికకు రక్త కాయలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతోందని తెలిపారు. బాలిక తాత ఖాదరవల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

అదుపుతప్పి ఆటో బోల్తా

-విభిన్న ప్రతిభావంతుడికి గాయాలు

ప్రజాశక్తి-పుల్లంపేట

బోల్తాపడ్డ ఆటో

పెళ్లి చూపులకు వెళ్తూ ఆటో అదుపు తప్పడంతో విభిన్నప్రతి భావం తుడు గాయ పడ్డ సంఘటన మండలంలోని రెడ్డిపల్లిలో చోటుచేసుకుంది. బాధితుల వివరాల మేరకు. .కడపకు చెందిన నలుగురు కుటుంబ సభ్యులు పెళ్లిచూ పుల కోసం ఓబులవారిపల్లి మండలం, చిన్నంపల్లికు ఆటోలో వెళుతుండగా రెడ్డి పల్లి దాటుకొని చిన్నంపల్లి రోడ్డులోకి వెళుతూ గురుకుల పాఠశాల మలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడడంతో అందులో ఉన్న విభిన్న ప్రతిభావంతుడు గాయ పడినట్లు తెలిపారు. వెంటనే స్థానికులు ఆటోను పక్కకు లాగి ఆటోలో ఉన్న నలుగురిని బయటకు తీసి గాయపడ్డ విభిన్న ప్రతిభావంతుడిని ఆస్పత్రికి తరలిం చారు. మిగతా వారికి పెద్ద గాయాలు కాకపోవడంతోఊపిరి పీల్చుకున్నారు.